## క్రీస్తు సంఘమును గూర్చి బైబిలు ఏమి చెప్పుతోంది?

I. క్రీస్తు సంఘము ఎవరితో కూడినదై ఉంటుంది?

1. సౌలు హింసించినది ____________________________. అపొ. 8:3
2. ఈ హింస _______________________ సంబంధించినది. అపొ. 9:1
3. వీరు ___________________అని కూడా పిలువబడ్డారు. అపొ. 11:26
4. సంఘము _______________ అని కూడా తెలియబడింది. ఎఫెసీ. 1:22, 23

II. ఎన్ని శరీరములు?

______________________రోమా 12:4, 5
____________________ 1 కొరింథీ. 12:12
_____________________1 కొరింథీ. 12:20
_________________________ ఎఫెసీ. 4:4
_______________________ కొలస్సీ. 3:15

III. అది ఎవరి సంఘము (శరీరము)?

______________________మత్తయి 16:18
____________________ 1 కొరింథీ. 12:27
_____________________ ఎఫెసీ. 1:22, 23
________________________ ఎఫెసీ. 5:30
_______________________ కొలస్సీ. 1:24

IV. క్రీస్తు సంఘమునకు ఏమైయున్నాడు?

______________________ మత్తయి 16:18
_____________________ 1 కొరింథీ. 3:11
________________________ ఎఫెసీ. 1:22
________________________ ఎఫెసీ. 5:23

V. క్రీస్తు సంఘము కొరకు ఏమి చేశాడు?

___________________ఎందుకు?___________________ ఎఫెసీ. 5:25
____________________________________________ అపొ. 20:28

VI. సంఘము__________________________ లోబడియుండాలి. ఎఫెసీ. 5:24

VII. ఎలాటి అనుబంధం సభ్యుల మధ్య ఉండాలని క్రీస్తు ప్రభువు కోరారు?

1. మనము ఎలా________ వారును అలాగే ________. యోహాను 17:22
2. మీరందరు________మాట్లాడవలెననియు, మీలో_______________. 1 కొరింథీ. 1:10
3. ________మనస్సుతో________________________. ఫిలిప్పీ. 1:27

VIII. క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, (అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను) ఆయన తన యెదుట దానిని__________, వాక్యముతో ఉదక స్నానముచేత దానిని __________________________ దాని కొరకు తన్ను తాను అప్పగించుకొనెను. ఎఫెసీ. 5:26, 27.

Copyright 1965 - Gospel Light Pub. Co., Delight, AR 71940



స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# "క్రీస్తు సంఘమును గూర్చి బైబిలు ఏమి చెప్పుతుంది?"

"క్రీస్తు సంఘమును గూర్చి బైబిలు ఏమి చెప్పుతుంది?" అనే స్టడీ షీటు "యేసే మార్గము" లేదా "రక్షణ" అనే స్టడీ షీటుల తరువాత తార్కికంగా ప్రెసెంట్ చేయవచ్చు. బహుశా "రక్షణ" అనే స్టడీ షీటు తరువాత ఈ స్టడీ షీటు ప్రెసెంట్ చేయడం మంచిది. ఇది నిజమవడానికి కారణమేమంటే – "రక్షణ" అనే స్టడీ షీటు ముగిసిన తరువాత యిది తీసికోబడుతుంది.

**ఉద్దేశం**

రక్షింపబడినవారు మానవ సంస్థగాని, నిర్వహణగాని, లేక మతశాఖగాని కాక క్రీస్తు సంఘమనే ఒకే శరీరములో ఉన్నారని వివరించడమే "సంఘము" అనే స్టడీ షీటు యొక్క ఉద్దేశం. క్రీస్తు యొక్క ఆ ఒక్క శరీరములో ఉన్న వారందరు ఆ శరీరం యొక్క ఏకత్వం కొరకు పని చేయాలి.

**సంక్షిప్తంగా పాఠం**

క్రీస్తు అనుచరులు, క్రైస్తవులే సంఘము, క్రీస్తు శరీరమైయున్నారని ఈ స్టడీ షీటు బోధిస్తుంది. ప్రభువైన యేసు ఒకే ఒక శరీరాన్ని నిర్మించాడు, అది ఆయన సంఘం. ఆయన దానికి శిరస్సు, పునాది, రక్షకుడైయున్నాడు. సంఘమును తన స్వరక్తముతో కొని, దానిని తన యెదుట నిలబెట్టుకోవాలని దాని కొరకు మరణించునంతగా దాన్ని ప్రేమించాడు. తన సంఘములో ఉన్నవారందరు ఏకమైయుండాలని ఆయన కోరు తున్నాడు.

---

**పరిచయం**

రక్షింపబడినవారు సంఘము అని సూచిస్తూ "రక్షణ" అనే స్టడీ షీటును క్లుప్తంగా పునరాలోచన చేయడంతో ఈ పాఠాన్ని పరిచయం చేయవచ్చు. రక్షింపబడడానికి ఒకడు ఏమి చేయాలో, క్రీస్తు జనుల సమాజంలో తానెలా సభ్యుడౌతాడో "రక్షణ" అనే స్టడీ షీటు తెలియజేస్తుంది. క్రీస్తు సంఘాన్ని గూర్చి బైబిలు ఏమి తెలియజేస్తుందో గ్రహించడానికి ఈ పాఠం సహాయపడుతుంది.

## I. సంఘ సభ్యులు

ఈ భాగంలో క్రీస్తు సంఘం యొక్క సభ్యులను గూర్చి, వారెవరు, వారిని ఏమని పిలుస్తారు అనే విషయాలను గూర్చి మనం చదువుదాం.

1. ఎవరు క్రీస్తు సంఘమై యుంటారు? [అపొ. 8:3 చదువు.] సౌలు హింసించింది ఎవరిని? ["సంఘము" అనే పదంతో ఖాళీని పూరించు.] సౌలు సంఘాన్ని లయపరచ ప్రయత్నించినప్పుడు, అతడు కట్టడాలను/భవనాలను పడగొట్టడం లేదని గమనించాలి. క్రీస్తు సంఘం అంటే కట్టడమో లేక కట్టడాలో లేక నానా విధములగు అధికారులుగల స్థాపనమో కాదు, కాని అది ప్రభువైన యేసుకు చెందిన స్త్రీ పురుషుల సమాజం. [వెనుక షీటులో చతురస్రమును గీసి, పై భాగాన "సంఘము" అని, క్రింది భాగమున "సభ్యులు" అని దీనికి పైన "స్త్రీ పురుషులు" అని రాయి. 154వ పేజీ చూడు.]

2. సౌలు సంఘాన్ని లయపరచజూచినప్పుడు, అతడు ఎవరిని నాశనం చేయ చూస్తున్నాడు? అపొ. 8:3వరకు సౌలు యొక్క కార్యకలాపాలను లూకా ఏ విధంగా చర్చించాడో, అటు పిమ్మట (అపొ. 8:5)లో ఫిలిప్పు యొక్క కార్యకలాపాలను ఎలా చర్చించాడో గమనించు. సౌలును గూర్చిన చర్చను ఎక్కడ విడిచిపెట్టాడో 9:1లో అక్కడ నుండి సౌలు యొక్క కార్యాలను లూకా చర్చించనారంభించాడు. అపొ. 8:3లో సౌలును గూర్చి వ్రాయడం నిలిపినప్పుడు, అతడు సంఘాన్ని లయపరచడానికి పూనుకున్నాడు. తిరిగి సౌలును గూర్చి లూకా తెలియజేయడం మొదలుపెట్టినప్పుడు, సౌలు అదే కార్యాన్ని యింకా చేస్తూనే ఉన్నాడు. సౌలు యింకా ఎవరిని లయపరచబూనుకున్నాడు? [అపొ. 9:1 చదువు.] సంఘము యొక్క సభ్యులు ఏమని పిలువబడ్డారు? ["ప్రభువు యొక్క శిష్యులు" అనే మాటతో ఖాళీని పూరించు. వెనుకతట్టు "స్త్రీ పురుషులు" అనే దానికి పైన "శిష్యులు" అని రాయి. 154వ పేజీ చూడు.]

[ఈ సమయంలో శిష్యులు, అపొస్తలులు అనే మాటల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఉపాధ్యాయుడు వివరింపవలసిన అవసరం ఉండవచ్చు. దీనికి కారణమేమంటే, శిష్యులంటే ఆ పన్నెండుమందియేనని అనేకులు ఆలోచిస్తూ ఉంటారు. శిష్యుల సమూహములోనుండి పన్నెండు మంది అపొస్తలులను ఏర్పరచుకొన్నట్టు వివరించడానికి లూకా 6:12-14 సహాయపడుతుంది. అపొస్తలులనేవారు చిన్న గుంపు, పన్నెండు మంది, తన ప్రత్యేకమైన ప్రతినిధులుగా ఏర్పరచుకొనబడినవారు, శిష్యులంటే ఆయనను వెంబడించేవారందరు.]

3. సంఘము యొక్క సభ్యులు ప్రభువు యొక్క శిష్యులు, అయితే శిష్యులు ఏమని పిలువబడ్డారు? [అపొ. 11:26 చదువు.] శిష్యులు, సంఘ సభ్యులు ఏమని పిలువబడ్డారు? ["క్రైస్తవులు" అనే మాటతో ఖాళీని పూరించు. వెనుక షీటులో పై భాగంలో "శిష్యులు," "క్రైస్తవులు" అని రాయి. 154వ పేజీ చూడు.]

4. "శిష్యులు" మరియు "క్రైస్తవులు" అనే పదాలు సంఘంలోని వ్యక్తిగతమైన సభ్యులకు చెందుతాయి. ఈ సభ్యులు సమూహంగా, అంటే, అందరు ఏకంగా సంఘమని పిలువబడ్డారు. ఈ ప్రజల గుంపును సూచించడానికి మరో రకమైన పదం ఉపయోగింప

బడింది. [ఎఫెసీ. 1:22, 23 చదువు.] సంఘం యింకా ఏమని పిలువబడింది? ["శరీరము" అనే పదంతో ఖాళీని పూరించు. వెనుక షీటులో చతురస్రంలో "సంఘము" క్రింద "శరీరము" అనే పదం రాయి. 154వ పేజీ చూడు.] సంఘమే శరీరము, శరీరమే సంఘమై యున్నప్పుడు, సంఘాన్ని గూర్చి ఏది సత్యమో శరీరాన్ని గూర్చి అదే సత్యము, శరీరాన్ని గూర్చి ఏమి చెప్పబడిందో సంఘాన్ని గూర్చి కూడా అదే చెప్పబడింది.

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? ఒక గుంపుగా క్రీస్తు యొక్క అనుచరులను సూచించడానికి వినియోగింపబడిన పదాలు "సంఘము" మరియు "శరీరం" అని మనం నేర్చుకున్నాం. "శిష్యులు," "క్రైస్తవులు" అనే పదాలు వ్యక్తిగతమైన సభ్యులకు ఉపయోగింప బడ్డాయి. క్రైస్తవులే క్రీస్తు శరీరమై (సంఘమై) యున్నారు.

## II. ఎంత మంది?

క్రైస్తవులు అనేక మత సంస్థలను రూపొందించినట్టు బైబిలు బోధిస్తుందా? ఎన్ని గుంపులలో క్రైస్తవులు సభ్యులైయుంటారు? [రోమా 12:4, 5 చదువు.] ఎన్ని చేరికలలో క్రైస్తవులు సభ్యులైయుంటారు? ["ఒక్కటే" అనే పదంతో ఖాళీని పూరించు.] క్రీస్తులో ఒక్క శరీరమున్నట్టే బైబిలు చెప్తుతుంది గమనించు. "రక్షణ" అనే స్టడీ షీటులో ఆత్మసంబంధమైన ఆశీర్వాదములన్నీ క్రీస్తునందున్నట్టు మనం నేర్చుకున్నాం. ఇది నిజం కాబట్టి, ఆ ఒక్క శరీరంలోనే క్రీస్తునందున్న ఆశీర్వాదములన్నీ ఉన్నట్టు స్పష్టమౌతుంది. శరీర విషయంలో ఏది సత్యమో సంఘ విషయంలో కూడా అదే సత్యం. గనుక, క్రీస్తునందు సకల ఆశీర్వాదములు ఆ ఒక్క శరీరంలోనే ఉన్నవని తేలుతుంది.

శరీరమని బైబిల్లో అనేక సార్లు ప్రస్తావించబడింది. శరీరాల సంఖ్య విషయంలో బైబిలు అనుగుణంగా ఉంటుందా? [1 కొరింథీ. 12:12, 20; ఎఫెసీ. 4:4; కొలస్సీ. 3:15లను చదువు.] అసలు శరీరాలు ఎన్ని ఉన్నాయి? ["ఒక్కటే" అనే దానితో ఖాళీని పూరించు.] బైబిలు ఈ విషయంలో అనుగుణంగా ఉందా? ఒకే ఒక శరీరమున్నది అనే విషయాన్ని యిది నొక్కి పలుకుతుందా? [వెనుక షీటులో చతురస్రంలో "ఒక్కటే" అని రాయి. 154వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? బైబిల్లో ప్రస్తావించబడిన ఒకే ఒక నిజమైన శరీరము, ఒక నిజమైన సంఘము ఉన్నట్టు మనం నేర్చుకున్నాం.

## III. ఎవరి సంఘం?

ఈ భాగంలో క్రైస్తవుల సముదాయం, సంఘం ఎవరికి చెందుతుందో నిర్ణయించ డానికి ప్రయత్నించబోతాం.

తానొక సంఘమును కట్టుదునని ప్రభువైన యేసు వాగ్దానం చేశాడు. ఎవరి సంఘాన్ని ఆయన కట్టబోతున్నాడు? [మత్తయి 16:18 చదువు.] తాను ఎవరి సంఘాన్ని కట్టుదునని యేసు చెప్పారు? ["నా" అని బ్రాకెట్లలో "క్రీస్తు యొక్క" అని ఖాళీలను పూరించు.]

ఈ (బాడీ) శరీరము, సంఘమని తరువాత పౌలుచే సూచింపబడింది. దాన్ని

పౌలు ఎలా సూచించాడు? [1 కొరింథీ. 12:27 చదువు.] పౌలు దాన్ని ఎవరి శరీరమన్నాడు? ["క్రీస్తు యొక్క" అనే మాటతో ఖాళీని పూరించు.]

అదే భావంతో ఆ శరీరాన్ని గూర్చి పౌలు యింకా ఏమని తెలిపాడు? [ఎఫెసీ. 1:22, 23; 5:30; కొలస్సీ. 1:24లను చదువు.] ఒకే శరీరమని పౌలు ఎవరి శరీరాన్ని గూర్చి పిలిచాడు? ["తన" బ్రాకెట్లలో "క్రీస్తు యొక్క" అని పూరించు. వెనుక షీటులో "క్రీస్తు యొక్క" అనేది "సంఘము," మరియు "శరీరము" అనే దానికి ముందు రాయి. 154వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? ప్రభువైన యేసుకు ఒకే ఒక శరీరముంది, ఒకే ఒక సంఘముంది అని నేర్చుకున్నాం. ఆ శరీరము క్రైస్తవులందరితో కూడి ఉంటుంది.

[ఈ సమయంలో, స్టడీ షీటుకు వెనుకవైపుకు త్రిప్పి, ఆ ఒక్క సంఘంలోనికి, ఒక్క శరీరంలోనికి ఒకడు ఎలా ప్రవేశిస్తాడని ఉపాధ్యాయుడు అడుగగోరతాడు. వెనుకతట్టు "లోకములో"నుండి "సంఘము"లోనికి ఒక బాణాన్ని గీయ్యి. 154వ పేజీ చూడు.] ఒకడు సంఘంలో ఎలా ప్రవేశిస్తాడు? "రక్షణ" అనే స్టడీ షీటులో క్రీస్తులోనికి ప్రవేశించడానికి ఒకడు ఏమి చేయాలని నేర్చుకున్నాం? వినాలి, నేర్చుకోవాలి, ఆయనయందు విశ్వాస ముంచాలి, మన పాపములనుండి మారుమనస్సు పొందాలి, ఆయనయందలి మన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. ఇవన్నీ అయిన తరువాత ఒక్కటే అయ్యున్న బైబిలు బాప్తిస్మాన్ని పొందినట్లయితే, మనం క్రీస్తులో ప్రవేశిస్తామని బోధింపబడ్డాం (గలతీ. 3:27). క్రీస్తునందు ఒకే ఒక చేరిక లేక శరీరముంది. మనము క్రీస్తులోనికి బాప్తిస్మం పొందినట్లయితే, క్రీస్తునందున్న ఆ ఒక్క శరీరములోనికి అంటే క్రీస్తులోనికి మనం ప్రవేశించినవారమై యుంటాం. మనం ఆ శరీరంలో ఎలా ప్రవేశిస్తామనే దానికి డిడక్టివ్ రీజనింగ్ ఉపయోగించనవసరముండదు. ఆ శరీరంలో ఎప్పుడు ప్రవేశిస్తామో బైబిలే మనకు తెలుపుతోంది [1 కొరింథీ. 12:13 చదువు.] ఆ ఒక్క శరీరంలోనికి మనం ఎప్పుడు ప్రవేశిస్తాము? [వెనుక షీటులో ఆ శరీరంలోనికి మనలను ప్రవేశపెట్టే సంగతులను బాణంలో రాయి. 154వ పేజీ చూడు.]

మనం ఆ ఒక్క శరీరంలో ఉంటే, ఏమని పిలువబడతాం? గుంపుగా లేక సమూహంగా మనం ఆ శరీరం, అంటే, క్రీస్తు సంఘం అనబడతాం. వ్యక్తులుగా ప్రభువు యొక్క శిష్యులం అంటే క్రైస్తవులం.

## IV. క్రీస్తు మరియు సంఘము

క్రీస్తుకు సంఘంతో ఏకైక సంబంధం ఉంది. మరెవ్వరికి అలాటి బాంధవ్యం దానితో లేదు.

సంఘము ఎల్లప్పుడు భూమిమీద లేదు, దానికి ఒక ఆరంభముండాలి, దానిని ఆరంభించిన ఒకరు ఉండాలి. తాను చేస్తానని యేసు చెప్పిందేమి? [మత్తయి 16:18 చదువు.] ఒక వ్యక్తి కట్టినట్లయితే, అతడేమైయుంటాడు? తాను నిర్మాణకుడు కాదా? సంఘానికి క్రీస్తు ఏమైయున్నాడు? ["నిర్మాణకుడు" అని ఖాళీని పూరించు. వెనుక షీటులో చతురస్రానికి ఎడమవైపున "నిర్మాణకుడు" దానిక్రింద "యేసు" అని రాయి. 154వ పేజీ చూడు.]

యేసు సంఘాన్ని కట్టువాడు మాత్రమే కాక, ఆయన యింకా ఏమోయైయున్నాడు. సంఘము ఎవరిమీద కట్టబడింది? [1 కొరింథీ. 3:11ను చదువు.] సంఘానికి యేసు యింకా ఏమైయున్నాడు? ["పునాది" అని ఖాళీని పూరించు.] సంఘాన్ని యేసు తన మీద కట్టినయెడల, యేసుమీద కాక మరొకరి మీద మనం కట్టుట సరియేనా? [వెనుక షీటులో చతురస్రం క్రింద "పునాది" అని దాని క్రింద "యేసు" అని రాయి. 154వ పేజీ చూడు.]

సంఘానికి క్రీస్తు యింకా ఏదో అయ్యుంటాడు. సంఘానికి ఆయన యింకా ఏమై యుంటాడు? [ఎఫెసీ. 1:22 చదువు.] సంఘానికి యేసు ఏమైయున్నాడు? ["శిరస్సు" అని ఖాళీని పూరించు.] ఒక సంస్థ నిర్వహణకు శిరస్సు యొక్క పని ఏమైయుంటుంది? ఆ నిర్వహణను నడిపించి, ఉత్తరువు చేయునది ఆ శిరస్సే కదా? ఏ నరుడో లేక నరుల సంస్థయో సంఘానికి శిరస్సుగా ఉండ తగదు. సంఘానికి బైబిల్లో ప్రస్తావించబడిన ఒక్కడే అయ్యున్న ఏకైక శిరస్సు క్రీస్తే. [వెనుక షీటులో చతురస్రం మీద "శిరస్సు" అని దాని క్రింద "క్రీస్తు" అని రాయి. 154వ పేజీ చూడు.]

సంఘానికి క్రీస్తు యింకా ఏదో అయ్యున్నాడు. సంఘానికి ఆయన యింకేమై యున్నాడు? [ఎఫెసీ. 5:23 చదువు.] క్రీస్తు సంఘమునకు ఏమైయున్నాడు? ["రక్షకుడు" అనే దానితో ఖాళీని పూరించు.] తన మీదనే కట్టబడి, తానే శిరస్సును, రక్షకుడునై ఉన్న సంఘములో ఉన్నవారు ఆయనయందు ఏకమైయుంటారు. [వెనుక షీటులో చతురస్రంలోనుండి ఒక బాణం పరలోకంవైపుకు గీసి ఆ బాణంలో సిలువ గుర్తు వేయ్. ఆ సిలువ క్రింద "రక్షకుడు" అని దాని క్రింద "క్రీస్తు" అని రాయి. 154వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? క్రీస్తు సంఘానికి నిర్మాత, పునాది, శిరస్సు, రక్షకుడునై ఉన్నాడని నేర్చుకున్నాం. ప్రభువైన క్రీస్తు సంఘానికి యిన్ని విధాలుగా సంబంధం కలిగియున్నందున, జనులు ఆయన్ను గౌరవించాలి సరికదా, ఆ బాంధవ్యాన్ని గాఢం చేసుకోవాలి. మరియు సంఘంతో ఆయనకున్న ఈ బాంధవ్యాన్ని తొలిగించడానికి ప్రయత్నం చేయకూడదు. మనుష్యులు యితర సంఘాలను కట్టకూడదు, యితర పునాదులు వేయడానికి ప్రయత్నించకూడదు, ఇతర శిరస్సులకు జనులు లోబడకూడదు, మరియు యితర రక్షకుల కొరకు వెదకకూడదు. క్రీస్తు సంఘానికి అన్ని విషయములలో చాలినవాడై యున్నాడు (కొలస్సీ. 2:10).

## V. సంఘము కొరకు క్రీస్తు మరణం

క్రీస్తు సంఘమునకు నిర్మాణకుడు, పునాది, శిరస్సు, రక్షకుడైయుండడానికిగాను సంఘంకొరకు ఆయన ఏమి చేశాడు, ఎందువలన? [ఎఫెసీ. 5:25 చదువు.] క్రీస్తు సంఘం కొరకు ఏమి యిచ్చాడు, ఎందుకు? ["దానికొరకు తన్ను తాను అప్పగించు కొన్నాడు," మరియు "ప్రేమ" అనే వాటితో ఖాళీలను పూరించు.] ఇది మరో విధంగా వ్యక్తపరచబడింది [అపో. 20:28 చదువు.] క్రీస్తు సంఘాన్ని దేనితో కొన్నాడు? ["తన స్వరక్తముతో సంపాదించాడు" అని ఖాళీని పూరించు.]

[ఈ సమయంలో వెనుక షీటులో అపో. 20:28 మరియు ఈ క్రింది ప్రశ్నలను

ఉపాధ్యాయుడు రాయవచ్చు:

1. సంఘాన్ని కొన్నదెవరు?
2. సంఘం ఎవరికి చెందుతుంది?
3. సంఘం ఆయనకు ఎందుకు చెందుతుంది?
4. దాని కొరకు ఆయన ఏమి చెల్లించాడు?
5. మనం సంఘాన్ని ఏమని పిలవాలి?
6. సంఘము కొరకు చెల్లించిన విలువ ఎంత?
7. క్రీస్తు సంఘం కొరకు ఏమి చెల్లించదలచాడు?
8. సంఘము క్రీస్తునకు విలువైనదేనా?
9. క్రీస్తు రక్తమువలన మేలు పొందడానికి ఒకడు ఎక్కడ ఉండాలి?
10. యేసు పరలోకానికి ఎవరిని కొనిపోతాడు?

ఈ ప్రశ్నలు రాసిన తరువాత, అపో. 20:28నుండి ఈ ప్రశ్నలకు జవాబులను ఉపాధ్యాయుడు విద్యార్థిచే చెప్పించడానికి సహాయపడాలి. జవాబులు విదితంగాను, ఈ క్రింది విధంగాను ఉన్నాయి: 1. యేసు; 2. యేసు; 3. ఆయన దానిని కొన్నాడు; 4. ఆయన రక్తం; 5. ఆయన (క్రీస్తు) సంఘం; 6. క్రీస్తు రక్తం; 7. తన రక్తము; 8. అవును; 9. తన సంఘములో; 10. ఆయన సంఘము.

10వ ప్రశ్నను ఉదహరించడానికి, సంచినిండ సరకులను కొని ఆ అంగడిలోని ఒక గదిలో ఉంచి, వేరే పనులమీద వెళ్లిన ఒకనిని గూర్చి ఉపాధ్యాయుడు విద్యార్థికి చెప్పవచ్చు. అతడు తిరిగి వచ్చేసరికి తన సంచితో యింకా అనేక సంచులు ఆ గదిలో ఉంచబడ్డాయి. వాటిలో ఆతనితో కూడ యింటికి ఏ సంచిని తీసికొని వెళ్లతాడు? తాను కొన్న వస్తువులుగల సంచినే అతడు తీసికొని వెళ్లతాడు. ఇతర సంచులను ఒకవేళ అతడు తీసికొని వెళ్లాడనుకో, తనకు చెందనివాటిని తీసికొని పోయినవాడౌతాడు. అదే విధంగా, తాను కొన్నవారిని మాత్రమే ప్రభువు తనతో పరలోకానికి తీసికొని వెళ్లతాడు. తాను కొననివారిని ఆయన పరలోకం తీసికొని వెళ్లాడంటే, సిలువలో తాను కార్చిన రక్తాన్ని ఆయన విలువ లేనిదిగా చేసినవాడౌతాడు. తన రక్తంతో కొననివారిని ఆయన పరలోకం తీసికొని పోయాడంటే, పరలోకానికి జరిగే వారి ప్రవేశంలో ఆయన రక్తం అవసరం లేనట్టే. సంఘము అనేది క్రీస్తు తన స్వరక్తంతో సంపాదించిందే గనుక, పరలోకానికి కొనిపోబడేవారు క్రీస్తు సంఘం మాత్రమే. నీవు ఆయన సంఘంలో ఉన్నావా?]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? ఆయన ప్రేమనుబట్టి, క్రీస్తు సంఘము కొరకు తన స్వరక్తాన్ని చిందించాడు. ప్రభువైన యేసు రక్తంవలన కలిగే ఉపకారాలను పొందడానికిగాను, మనం ఆయన సంఘంలోనే ఉండాలి అని నేర్చుకున్నాం.

## VI. లోబడే సంఘం

ప్రభువు నిర్మించిన సంఘం ఎవరికి లోబడియుంటుంది? ఆయన సంఘము మత సంబంధమైన ఉత్తరువులకు గాని, అత్యవసర చట్టాలకుగాని, మానవ పరంపరలకు

గాని లోబడి ఉంటుందా? [ఎఫెసీ. 5:24 చదువు.] సంఘము ఎవరికి లోబడి ఉంటుంది? ["క్రీస్తుకు" అని ఖాళీని పూరించు.]

క్రీస్తు సంఘమునకు శిరస్సై ఉన్నట్టయితే, సంఘము ఆయనకే లోబడి ఉండవలసి యున్నట్టయితే, సంఘాలు తమ సొంత సూత్రాలను, శాసనాలను చేసికోవచ్చా? క్రీస్తు సంఘముగా ఉన్నవారు అన్ని విషయాలలో ఆయనకు లోబడియుండాలి. ఆయన మాట విననివారు జనులలోనుండి తీసివేయబడతారు (అపొ. 3:23).

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? సంఘము క్రీస్తు శరీరముగా ఆయన చిత్తాన్ని జరిగిస్తుందని నేర్చుకున్నాం.

## VII. ఐక్యత

1. క్రీస్తు ఒకే ఒక సంఘ శరీరమును కలిగి ఉన్నట్టు మనం యింతకు ముందుగానే నేర్చుకున్నాం. ఈ ఏక శరీరంగా ఉండే సభ్యులలో ఒకరితోనొకరు ఎలాటి సంబంధం కలిగియుండాలని ప్రభువు కోరుకుంటాడు? ఒకరితోనొకరు పొసగనివారై ఉండాలని కోరుకుంటాడా, లేక ఏకంగా ఉండాలని ఆయన కోరుకుంటాడా? [యోహాను 17:22 చదువు.] ప్రభువైన యేసును తండ్రియైన దేవుడును ఒకరితోనొకరు పొందిక కలిగి పని చేస్తున్నారు. వారి మాదిరిని అనుసరించాలని ప్రభువు తన అనుచరులను కోరుకుంటాడా? ["ఏకమై" అనే మాటతో ఖాళీని పూరించు.] తండ్రియు తానును ఎలా ఏకమైయున్నారో, తన అనుచరులు కూడా అలాగే ఏకమైయుండాలని యేసు కోరుకుంటారు.

2. ప్రభువు కోరినట్లు వారు జీవించాలని పౌలు కొరింథీయులను ప్రోత్సహించుతూ రాసాడు. వారికి అంతరంగపు కలహాలున్నాయి. ఏమి చేయుమని పౌలు వారిని అడిగాడు? [1 కొరింథీ. 1:10 చదువు.] వారు ఏమి చేయాలి? ["ఏక" మరియు "విభజనలు" అనే వాటితో ఖాళీలను పూరించు. తర్జుమాలలో వేరే పదాలు ఉపయోగింపబడినందున స్టడీ షీటులో ఉపాధ్యాయుడు కొద్ది మార్పులు జరిగించవచ్చు.] వారి మధ్య ఉన్న విభజన అంగీకరింపబడేది కాదు గనుక అది దిద్దబడవలసియుంది.

3. ఫిలిప్పీలోని సహోదరులకు పౌలు ఏ విధమైన సందేశమునిచ్చాడు? [ఫిలిప్పీ. 1:27 చదువు.] వారు తమ విశ్వాసముపట్ల ప్రయాసపడుతూ ఉండగా, వారికి ఏలాటి తత్వం ఉండాలని అతడు కోరాడు? ["ఏకముగా," "కలిసి" అనే మాటలతో ఖాళీలను పూరించు.] ఎన్ని రకాలైన విశ్వాసాలు ఉన్నాయి? విశ్వాసమొక్కటే (ఎఫెసీ. 4:5).

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? యేసును వెంబడించేవారు, ఆయన సంఘము ఏకమైయుండాలి. వారు కలిసి ఐకమత్యముగా పని చేయాలి. వారు ఏక మనస్సు కలిగియుండాలి, వారిలో విభజనలు ఉండకూడదు, ఒకరి పట్ల ఒకరికి పొసగని తనం ఉండకూడదు అని నేర్చుకున్నాం.

క్రీస్తు సంఘానికి ఏకైక నిర్మాతగా, ఆ సంఘంపై శిరస్సుగా తనయందలి విశ్వాసుల చేరిక ఏకమైయుండాలని కోరుకుంటుంటే, అనేక సంఘాలు ఎందుకు ఉన్నాయి? ఈ ప్రశ్నను మనం అడగవచ్చు. దీనికి జవాబు అంత తేలికగా ఉండకపోవచ్చు, కాని

అలాటి పరిస్థితి సంభవిస్తుందని బైబిలు ముందుగానే సూచించింది.

ఎఫెసుకు చెందిన సంఘ పెద్దలతో అపొస్తలుడైన పౌలు ఏమి చెప్పాడో గమనించు. (అపొ. 20:17, 28–31 చదువు.) సంఘానికి ఏమి సంభవించబోతుందట? మనుష్యులు వంకర మాటలు పలికి తమవెంట శిష్యులను ఈడ్చుకొని పోరా? [వెనుక షీటులో సంఘాన్ని సూచించే చతురస్రంనుండి లోకాన్ని సూచించే చిన్న చతురస్రానికి బాణం గీసి, ఆ బాణంలో "శిష్యులు" అని ఆ చిన్న చతురస్రానికి పైన రాసి, ఆ చతురస్రానికి ప్రక్కన, అడుగున "మనుష్యులు" అని రాయి. 154వ పేజీ చూడు.]

మనుష్యులు ప్రారంభించిన సంఘాలు, మనుష్యులనే శిరస్సులు కలిగి, మానవ బోధల యొక్క పునాదులమీద కట్టబడినవన్న సత్యాన్ని గమనించు. ప్రభువైన యేసు నిర్మించిన సంఘంతో అవి పోటీపడుతున్నాయి. ప్రభువు నిర్మించిన సంఘానికి ఆయనే శిరస్సు, పునాది, రక్షకుడునైయున్నాడు.

క్రీస్తు తన సంఘంకొరకు చనిపోయాడు మరియు ఆయన తన సంఘమునకు రక్షకుడైయున్నాడు. మనుష్యులు ప్రారంభించిన సంఘాలకొరకు ఎవరు చనిపోయారు, మరియు వాటికి ఎవరు రక్షకుడైయున్నాడు? మానవ సంఘాలకు తప్పుడు నిర్మాత, పునాది, శిరస్సులున్నాయి. అవి క్రీస్తు నిర్మించిన సంఘానికి భిన్నమై ఉన్నాయి. క్రీస్తు సంఘానికి ఉన్న రక్షకునివంటి రక్షకుడు వాటికి ఉండే అవకాశముందా?

మనుష్యులందరు అటు లోకాన్ని, మనుష్యులచే నిర్మింపబడిన సంఘాలను విడిచిపెట్టి, క్రీస్తు నిర్మించిన సంఘమందు ఏకం కావాలి. ఇదియే క్షేమకరమైన మార్గము. మనుష్యులు వారి సంఘాలను రక్షింపలేరు, కాని క్రీస్తు తన సంఘాన్ని రక్షించగలడు. నీవు క్రీస్తు సంఘమునందు సభ్యుడవైయున్నావా? నీవు సభ్యుడవు కాకపోతే, నేడే సభ్యుడవై ఆయనను నీ రక్షకునిగా ఎందుకు కలిగియుండకూడదు?

## VIII. **సంఘము యొక్క గమ్యం**

తన సంఘం కొరకు ప్రాణం పెట్టునంతటి ప్రేమచేత ప్రభువు నడిపింపబడ్డాడు (ఎఫెసీ. 5:25). అయితే యేసు ఎందుకు ఆ విధంగా తన్ను తాను అప్పగించుకున్నాడు? దానికి అపొస్తలుడైన పౌలువలన రెండు కారణాలు యివ్వబడ్డాయి. [ఎఫెసీ. 5:26, 27 చదువు.] వీటిలో మొదటి కారణం ఎఫెసీ. 5:26లో యివ్వబడింది. యేసు తన్ను తాను అప్పగించుకున్నాడు – సంఘం కొరకు ఏమి చేయదానికి? ["పరిశుద్ధపరచి," "పవిత్రపరచి," "తనయెదుట నిలబెట్టుకొనుటకు" అనే మాటలతో ఖాళీలను పూరించు.]

"పరిశుద్ధపరచి" అనే మాట నేడు తరచుగా వాడబడుతుంది. దానికి అర్థమేమి? ప్రత్యేకమైన ఉద్దేశంకొరకు దానిని వేరుగా ఉంచుట అని దాని భావం. ఒక వస్త్రపు ముక్క ఆయా పనులకు ఉపయోగించుకోవచ్చు: దానితో నేలను తుడువవచ్చు, ముక్కును దానిలోనికి చీదవచ్చు, దానితో వస్తువులను తుడవడం వగైరా పనులను చేయవచ్చు. ఒక దేశపు జెండాను ఒక బట్టమీద ముద్రించినట్లయితే, అది సాధారణమైన పనులనుండి వేరుచేయబడినదై కేవలం జెండాలా మాత్రమే వినియోగించబడుతుంది. తన సంఘమును "పరిశుద్ధపరచుటకు" ప్రభువైన యేసు చనిపోయాడని అంటే, పరలోక సంబంధమైన

తన ఉద్దేశాలు నెరవేర్చుకొనుటకుగాను ఈ దుష్టలోకంనుండి తన ప్రజలను వేరు చేసికొనడానికి చనిపోయాడు.

సంఘాన్ని "పవిత్రపరచడానికి" ఆయన చనిపోయాడు. పరలోకంలో కళంకమైనది ముడుతయైనది, నిషిద్ధమైనది ఏదీ ప్రవేశింప వీలుపడదు (ప్రకటన 21:27). సంఘము ముడుతయైనా, కళంకమైనా లేకుండునట్లు చేయడానికి ప్రభువు చనిపోయారు, అది కేవలం పవిత్రంగా ఉండడానికి మాత్రమే కాదు, కాని దానిని పరలోకానికి కొనిపోవడానికే ఈ పని చేశారు. ఆయన రక్తంచేత పవిత్రపరచబడే ఒకే చేరిక లేక శరీరం క్రీస్తులో ఉంది (రోమా 12:5; ఎఫెసీ. 1:7), ఆ రక్తమే సంఘాన్ని కొన్నది (అపో. 20:28).

వాక్యమను ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను అనే సంగతిని గమనించు. మన పాపములను పవిత్రపరచగల శక్తి అటు నీటిలోగాని లేక వాక్యంలోగాని లేదు. అయితే వాక్యమను ఉదక స్నానముచేత పవిత్రపరచడానికిగాను సంఘంకొరకు తన్ను తానే అప్పగించు కొన్నారు.

బ్యాంకులో డబ్బు లేకపోతే చెక్కుకు ఏ విలువా ఉండదు. బ్యాంకులో ఉండే డబ్బే చెక్కుకు విలువనిస్తుంది. అదే విధంగా, నీటితోను వాక్యంతోను శుద్ధీకరించగల శక్తిని క్రీస్తు రక్తం యిస్తుంది. జనులు విని, గ్రహించి, ప్రభువునందు విశ్వాసముంచేలా చేయడానికి వాక్యం అవసరం (యోహాను 17:20; అపో. 17:11, 12) మారుమనస్సు పొంది యేసునందు విశ్వాసముంచి ఒప్పుకొని బాప్తిస్మం పొందడానికి కూడా వాక్యం అవసరమే. వాక్యం నీళ్లు లేకుండగాని, నీళ్లు వాక్యం లేకుండగాని మనలను శుద్ధీకరించనేరవు. అటు నీళ్లును యిటు వాక్యమును ఈ రెండును అవసరమే. లేచి బాప్తిస్మం పొంది తన పాపములను కడిగివేసికోమని సౌలు ఎలా చెప్పబడ్డాడో గమనించు (అపో. 22:16). వాక్యానికి ప్రత్యుత్తరమిచ్చి (అపో. 2:41) నీటిలో బాప్తిస్మము పొందినవారిని కడుగునట్లు, క్రీస్తు ప్రభువు వారికొరకు తన్ను తాను అర్పించుకున్నారు.

ప్రభువైన యేసు తన్ను తాను అర్పించుకొనడంలోగల రెండవ ఉద్దేశం ఎఫెసీ. 5:27లో కన్పిస్తుంది. పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన దానిని తన యెదుట నిలబెట్టుకొనవలెనని దానికొరకు తన్ను తాను అప్పగించు కున్నారు.

ధనికుడైన యువకుడు డ్రైవ్ చేసికొంటూ పట్టణంలోని పూరిగుడిసెలగుండా వెళ్లుతూ, తనను ఆకర్షించిన ఒక యువతిని చూచాడట. ఆమెను పరిచయం చేసికొన్న తరువాత ఆమెతో తన వివాహం జరిగే దానికొరకు ఆమె తన తల్లితో కలిసికోవాలని అతడు కోరాడు. కాని నవనాగరికతలుగల తన తల్లికి ఆ యువతి (కోడలై యుండడం) అంగీకారం కాకపోవచ్చు. తన తల్లి యెదుట ఆ యువతిని నిలబెట్టడానికి తగినట్టు మంచి శుభ్రమైన, అంగీకారయోగ్యమైన దుస్తులతో ఆమెను సింగారించి సిద్ధపరచాడు అప్పుడు ఆమెను తన తల్లి వద్దకు తీసికొని వెళ్లతాడు.

అదే విధంగా, మన పాపభూయిష్టమైన స్థితిలో, తండ్రి గృహమందు మనకు స్థానముండదు. గనుక ప్రభువైన యేసు సంఘమును పవిత్రపరచి, తనతో దానిని కప్పి

(గలతీ. 3:27) పవిత్రురాలైన కన్యకనుగా దానిని తనయెదుట నిలబెట్టుకొనగోరాడు (2 కొరింథీ. 11:2). నీవు క్రీస్తు సంఘములో ఉన్నావా? క్రీస్తు సంఘములో నీవు ఎందుకు సభ్యుడవై ఉండాలి? క్రీస్తు సంఘముయొక్క గమ్యమేమి?

క్రీస్తు సంఘములో నీవు ఎలా ప్రవేశిస్తావు? నీవు వాక్యము విని, ప్రభువైన యేసునందు విశ్వాసముంచి, పాపముల విషయమై మారుమనస్సుపొంది, యేసునందలి నీ విశ్వాసాన్ని ఒప్పుకొని, బాప్తిస్మం పొందావా? ప్రభువైన యేసు చిత్తానికి నీ ప్రత్యుత్తరంలో లోపించిందేమి? ఆయనకు యిప్పుడే ఎందుకు లోబడకూడదు?

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? సంఘంపట్ల ఉన్న క్రీస్తు ప్రేమ దానిని తన మరణం ద్వారా కడిగి, పరిశుద్ధపరచి, కళంకమైన ముడుతయైన లేకుండ సంఘాన్ని తన యెదుట నిలబెట్టుకోవాలని ఆయన దానికొరకు తన్ను తాను అర్పించుకున్నారు అని నేర్చుకున్నాం.

**సంగ్రహం**

సంఘము, ప్రభువైన యేసుకుచెందిన ప్రజలను గూర్చి ఈ పాఠంలో మనం చదివాం.

I. క్రీస్తు సంఘము ఎవరితో కూడినదై యుంటుంది? క్రీస్తు శరీరము, సంఘము క్రైస్తవులని పిలువబడే, ఆయన శిష్యులు, ఆయన అనుచరులైన స్త్రీ, పురుషులతో కూడినదై ఉంటుంది.

II. ఎన్ని చేరికలు లేక శరీరాలు? ఒకే ఒక చేరిక లేక శరీరం.

III. అది ఎవరి సంఘం (శరీర)మై యుంది? ప్రభువైన యేసుకుచెందిన క్రైస్తవ బృందం.

IV. సంఘానికి క్రీస్తు ఏమైయున్నాడు? క్రీస్తు సంఘానికి నిర్మాత, పునాది, శిరస్సు, రక్షకుడునై ఉన్నాడు.

V. క్రీస్తు తన సంఘం కొరకు ఏమి చేశాడు? సంఘాన్ని తన రక్తంతో సంపాదించు కొనేలా దాని కొరకు ఆయన తన్ను తాను అప్పగించుకున్నారు.

VI. సంఘము క్రీస్తునకు లోబడియుంటుంది?

VII. సభ్యులమధ్య ఏ విధమైన ఐకమత్యం ఉండాలని క్రీస్తు ప్రభువు కోరుతున్నారు? తనకు తండ్రితో కలిగియున్న ఏకత్వంవంటి ఏకత్వం కలిగియుండాలని ఆయన కోరుతున్నాడు. ఎందుకంటే ఆయన ఆ ఏకత్వంకొరకు ప్రార్థించాడు.

VIII. (అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక,) పరిశుద్ధమైనది గాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకున్నారు.

క్రైస్తవుడు అవడంతో ఒకడు క్రీస్తుకు చేరికయైన విశ్వాసులలో సభ్యుడౌతాడు, అంటే, ఆయన సంఘములో సభ్యుడైయుంటాడు. ప్రభువైన యేసు అలాంటి ఒక్కటే చేరిక (శరీరం)లో ప్రవేశిస్తాం. ఆయన శరీరంలో అవయవంగా, ఆయన దేనికి నిర్మాత, పునాది, శిరస్సు, రక్షకుడైయున్నాడో, ఆ సంఘంలో మనం సభ్యులమైయుంటాం. మానవ నిర్మిత

సంఘాలకు బదులుగా, ఈ సంఘంలోనే మనం సభ్యులమైయుండాలి. సంఘంపట్ల ఆయనకున్న ప్రేమ దానిని పరిశుద్ధపరచి, పవిత్రపరచి, ముడుత కళంకములేని మహిమగల సంఘంగా తన యెదుట నిలబెట్టుకొనడానికిగాను దానికొరకు ఆయన తన్ను తానే అప్పగించుకున్నారని ఈ పాఠంలో మనం నేర్చుకున్నాం.

నీవు క్రీస్తు సంఘములో సభ్యుడవైయున్నావా? ఆయన సంఘంలో నీవెందుకు సభ్యుడవై ఉండాలో నీవెరుగుదువా? క్రైస్తవుడుగా, క్రీస్తును వెంబడించేవాడవుగా, ఆయన తన యెదుట నిలబెట్టుకోవాలని కోరుకొనే విశ్వాసుల చేరికలో నేడే నీవు ఎందుకు సభ్యుడవు కాకూడదు? ఇప్పుడు నీవు ఆయనను వెంబడించేవాడవుగా ఉండగోరతావా?

[తరువాత స్టడీ కొరకు ఏర్పాట్లు చేసికో.]

## మరొకని ఊహలకొరకు త్యాగాలు చేయబడ్డాయి

ఆల్‌బెర్ట్ డూరెర్ చిత్రకారుడు కావాలని కలలు కన్నాడు. అతనికి డబ్బులేదు. జర్మనీలో నూరెంబర్గ్‌కు వెళ్లుతూ ఒక ముసలివానితో జీవించాడు, అతడు కూడా పేదవాడే. ఒకడు పనిచేయడానికిని మరొకడు చదువుకొనడానికిని తీర్మానం జరిగింది. తాను కఠినమైన కూలి పని చేసేటట్టున్నూ, డూరెర్ బడికి వెళ్లేటట్టున్నూ ముసలివాడు పట్టుపట్టాడు. కష్టమైన పని ఎంతగా అతని చేతులను గట్టిపరచి ముడి చేసేయంటే, ఆ ముసలివాడు యిక ఎన్నడు పెయింట్ చేయలేనంతగా మారిపోయాయ్. ఏమి జరిగిందో తెలిసికొన్న డూరెర్ దుఃఖంలో మునిగిపోయాడు. ఒకరోజు అతడు గదిలో ప్రవేశించి, తన స్నేహితుడు భక్తిపూర్వకంగా చేతులు కట్టుకొని ప్రార్థనలో ఉన్నట్టు చూచాడు. దానికెంతో మెచ్చుకుని, ఆ ముడుచుకొన్న చేతులను పెయింట్ చేశాడు. స్వార్థరహితమైన సేవకును, గంభీరమైన శీలానికి అవి గురుతుగా నిలిచియున్నాయి.